నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 10 ఏప్రిల్ 2025 | పేజీలు 8

## సూర్యప్రభ, హంస వాహనంపై వేణుగోపాలస్వామి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామి, అమ్మవార్లు సూర్యప్రభ వాహనంపై పేట ఉత్సవం నిర్వహించారు. రాత్రి హంస వాహనంపై విహరించారు. దేవస్థాన అర్చకులచే అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. స్వామివారి ఊరేగింపులో మహిళల కోలాట నృత్యాలు చేస్తూ అలరించారు. చైర్మన్ చంద్రమౌళి రెడ్డి, సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

- గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పార్కుల అభివృద్ధి
- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

## నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీ చేయడమే లక్ష్యం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పార్కులను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్ వద్ద ఆధునికరించిన మహబూబ్ ఖాన్ పార్కును మంత్రి నారాయణ బుధవారం ప్రారంభించారు. పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే ఎక్విప్మెంట్, జిమ్ ఎక్విప్మెంట్ పరిశీలిస్తూ చిన్నారులతో కలిసి కాసేపు ముచ్చటించి వారికి స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గతంలో తాము 2014-19లో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో దాదాపు 100 పార్కులను అభివృద్ధి చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వాటి కనీస నిర్వహణ చేపట్టక పోవడంతో ఆట వస్తువులు పాడైపోయి మూల నపడ్డాయన్నారు. నగరంలోని అత్యధిక పార్కులు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయన్నారు. ప్రజల ఆహ్లాదం, ఆనందం కోసం గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, ఈ క్రమంలో మొదటిగా మహబూబ్ ఖాన్ పార్కును ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నా రు. పార్కులో చిన్నారుల కేరింతలు తనకు ఎంతో సంతోషాన్ని కలిగించాయని మంత్రి తెలిపారు. అభివృద్ధి చేసిన పార్కులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, పార్కుల నిర్వహణకు వాచ్‌మెన్‌ను



-మిగతా 2లో

## పెండింగ్ బిల్లులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయండి




జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో డ్వామా, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి పెండింగ్ బిల్లుల వివరాలు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికా రులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మం దిరంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి కలెక్టర్ అధికారులతో సమావేశమయ్యారు. 2017-18, 2018-19 సంవత్సరాల కాలంలో డ్వామా ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధి హామీ, ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు ఇరిగేషన్ కాంక్రీటు పనులు, చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు, బిల్లుల అప్‌లోడ్‌లో సాంకేతిక సమస్యలు మొదలైన అంశాలపై కలెక్టర్, ఎమ్మెల్సీ అధికారులతో చర్చించారు. ఈ శాఖలకు సంబంధించి గతంలో చేపట్టిన పనులు, రివైజ్డ్ ఎస్టిమేట్లు, పెండింగ్ బిల్లుల పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 38 కోట్ల నీటి తీరువా పన్నుల బకాయిలున్నాయని, సాగునీటి కాలువల పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ, ప్రాజెక్టు కమిటీ చైర్మన్లు రైతులకు అవగాహన కల్పించి పన్నులు చెల్లించేలా సహకరించాలని కోరారు. ఈ పన్నుల డబ్బును తిరిగి జిల్లాలోని సాగునీటి కాలువల అభివృద్ధి, మెయింటెనెన్స్ పనులకు వినియోగిస్తామని చెప్పారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, డ్వామా పీడీ గంగా భవాని, ఈఈలు నాగరాజు, మల్లికార్జున ఐ.శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, డీఈ సుధాకర్ పాల్గొన్నారు.

### టెంకాయ కొట్టామంటే..

## పని పూర్తి కావాల్సిందే



లోపల పేజీలో

### చంద్రబాబు పాలనలో

## రైతులు సంతోషంగా ఉన్నారు

- వరి రైతులను ఆదుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు
- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ చేసిన రైతులు



6లో..

### నిరుపేదలకు వీఆర్ స్కూల్లో

## కార్పొరేట్ స్థాయి విద్య

**నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ**



2లో

పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచనల మేరకు నగరంలోని వీఆర్ స్కూలును పునః ప్రారంభించి నిరుపేదలైన చిన్నారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్యా వసతులను కల్పించనున్నామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు.

# నిరుపేదలకు వీఆర్ స్కూల్లో కార్పొరేట్ స్థాయి విద్య



## కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచనల మేరకు నగరంలోని వీఆర్ స్కూలును పునః ప్రారంభించి నిరుపేదలైన చిన్నారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్యా వసతులను కల్పించనున్నామని కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వీఆర్ తరగతి గదుల నిర్మాణం పనులు పూర్తి కావస్తున్నాయని, ఇప్పటివరకు ఏడు తరగతి గదులను డిజిటల్ క్లాస్ రూములుగా సిద్ధం చేశామని తెలిపారు. నర్సరీ నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధనతో పాటు అల్పాహారం, స్నాక్స్, భోజన వసతి, దుస్తులు, పుస్తకాలు అన్ని ఉచితంగా అందించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇంటి వద్ద నుంచి విద్యార్థులను ఉచిత బస్సు ద్వారా స్కూలుకు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అత్యంత నిరుపేదలుగా ఉన్న కుటుంబాల చిన్నారులు, అనాధలుగా ఉన్నవారు, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన వారు, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించి అడ్మిషన్లలో వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

విద్యతోనే ఉన్నతమైన భవిష్యత్తు అన్న ఆలోచనతో చేస్తున్న ప్రయత్నంలో ఈ విద్యా సంవత్సరంలో 840 మంది చిన్నారులకు అడ్మిషన్ కల్పించనున్నామని, వచ్చే ఏడాది నుంచి పదవ తరగతి విద్యాబోధన కూడా జరిగేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలియజేశారు.

# టెంకాయ కొట్టామంటే.. పని పూర్తి కావాల్సిందే

**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకే మా ప్రాధాన్యత**

**మే 20న 303 అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేస్తాం**

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న 303 అభివృద్ధి పనులలో భాగంగా 32, 33 డివిజన్‌లలో అభివృద్ధి పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం 303 అభివృద్ధి పనులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నేను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 303 అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజలు వారి సొంత పనులలా భావించి భాగస్వామ్యమైనందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, యువ నాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు కలెక్టర్, కమిషనర్‌లకు, అధికార యంత్రాంగానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు, కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీ చేయడమే లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

నియమిస్తామన్నారు. ఈనెల 23 నుండి విద్యార్థులకు వేసవి సెలవులు వస్తున్నందున, ఆ లోపుగా నగరంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే నగరంలోని 54 డివిజన్ల పరిధిలో మున్సిపల్ పాఠశాలలను అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత తీవ్రంగా ఉండటం, ఎఫ్ఆర్ఎం లిమిట్ దాటిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు సైతం దొరకని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. అనుభవమున్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. నగర ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా పెండింగ్‌లో ఉన్న మంచినీటి వసతి సౌకర్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను 165 కోట్ల నిధులతో ఆరు నెలలలోపు పూర్తి చేస్తామన్నారు. గతంలో ఐదు వేలుగా ఉన్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్‌ను కేవలం ఒక రూపాయికే అందిస్తున్నామని, నగరవ్యాప్తంగా 65 వేల కనెక్షన్లు ఉన్నాయని వాటిలో 15 వేల కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని నెల్లూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉయ్యాల కాలవ జాఫర్ సాహెబ్ కాలవ వంటి పెద్ద డ్రైన్స్



కు ఇరువైపులా గోడలు నిర్మించి, స్లాబ్ వేసేందుకు 50 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గతంలో తాను మంత్రిగా పనిచేసినప్పుడు నెల్లూరులో రెండు కోట్ల 70 లక్షలుతో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా రెండు రూపాయలకే 20 లీటర్ల శుద్ధి చేసిన మంచినీటిని అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం ఆ పథకాన్ని ఆపేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని మంత్రి నారాయణ మండిపడ్డారు. తిరిగి ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా నగరవాసులకు 3 లక్షల లీటర్ల నీటిని అందించనున్నామని మంత్రి పేర్కొన్నారు.

### తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి చదువు ఒక్కటే..

నెల్లూరు నడిబొడ్డున ఉన్న వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులు మంత్రి నారాయణ బుధవారం పరిశీలించారు. వీఆర్ హైస్కూల్‌ను ఆధునిక హంగులతో అభివృద్ధి చేసి రాబోవు విద్యా సంవత్సరంలో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు ఒక్కటేనని, తాను ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని ఇదే స్కూల్లో ఆరో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకొని గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని మంత్రి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం హైస్కూల్లో ఆధునికరణ పనులు జరుగుతున్నాయని, రోజువారి కూలి పనులు, పాచి పనులు, తల్లిదండ్రులు లేని అనాధలు, చుట్టలు బీడీలు చుట్టుకునే వారి పిల్లలను గుర్తించి వారికి సీట్లు కేటాయించాలని అధికారులు ఆదేశించడం జరిగిందన్నారు.నిరుపేదల శ్రేయస్సు కోసమే వీఆర్ స్కూలును తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, అదనపు కమిషనర్ నందన్, హెల్త్ ఆఫీసర్ చైతన్య, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి నగర ఇంచార్జ్ మామిడాల మధు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నం గిరిజనులకు ఆధార్ మెగా క్యాంప్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామ సచివాలయంలో బుధవారం జిల్లా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు గిరిజన కుటుంబాలకు ఆధార్ మెగా క్యాంప్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకులు అధికారులకు సహకారం అందించారు. ఈ నేపథ్యంలో ఆధార్ ఆపరేటర్లు అవసరమైన గిరిజన కుటుంబాలకు ఆధారం వివరాలు నమోదు చేసుకున్నారు. ఆధార్ నమోదు చేయడం జరిగింది. స్థానిక అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ, కోదండ రామయ్య, ఏడుకొండలు, శ్రీధర్ మరి కొంతమంది పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు మాట్లాడారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితోపాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆధార్ మెగా క్యాంపు ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డులు పంపిణీ చేయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం సాయంత్రం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ జనరల్ సెక్రటరీ మల్లికార్జున యాదవ్, నాయకులు రామ్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బోలి గర్ల శ్రీనివాస్ యాదవ్, మత్స్యకార కమిటీ విభాగం నాయకులు ఏడుకొండలు, ఎల్లంగారి రమణయ్య, కార్యకర్తలు హాజరుయ్యారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్డులు ఆయా గ్రామాలకు చేరవేశారు. ఈ సందర్భంగా పార్టీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున యాదవ్ మాట్లాడారు. సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. అనేక ప్రయోజనాలు కలుగుతాయని ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకివాయిలో సీసీ కెమెరాల ఏర్పాటు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలం కాకివాయి గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయం వీధులలో ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలను సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవచౌదరి ప్రారంభించారు. భద్రతా పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని ఎస్ఐ తిరుమలరావు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ఈ చర్యలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

హెూమియోపతి ప్రాముఖ్యత ప్రకృతిలో..

# ప్రతిదానికి ప్రత్యామ్నాయం

- హానిమన్‌ని ఆదర్శంగా తీసుకోవాలి
- హెూమియోపతి డాక్టర్ కరుణాకర్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రపంచ హెూమియోదినోత్సవ సందర్భంగా డా కరుణాకర్ అభిప్రాయం హెూమియోపతి ప్రాముఖ్యత ప్రకృతిలో ప్రతిదానికి ప్రత్యామ్నాయం ఉంటుంది. ఒకటి విఫలమైన లేదా దానిని నియంత్రించడానికి మరోమార్గం, ఇది సృష్టి రహస్యం అలానె వైద్య విధానాల్లో కూడ చాల ఉన్నప్పటికి హెూమియోపతి అనెది అల్లోపతికి ప్రత్యామ్నాయ వైద్యవిదానం.. అలాంటి గోప్ప వైద్యవిదానానికి పురుడు పొసిన మహానుభావుడు డా. హానిమన్, ఆయన జన్మదినాన్ని ప్రపంచ హెూమియోపతి దినోత్సవంగా జరపాలని నిర్ణయించడం చాల హర్షణీయం. సుమారు 270 సంవత్సరముల క్రితము అల్లోపతి మాస్టర్ ఐన హానిమన్ ఆ వైద్యం వల్ల రోగాలు తగ్గకపోగ సైడుఎఫెక్ట్సుతొ రోగాలు అదుపు తప్పుతున్న వేళ, అసంతృప్తితో మెడికల్ ప్రాక్టీస్ మానెసిన వేళ, పుస్తకాల తర్జుమాతొ జీవనాన్ని సాగిస్తున్నవేళ్ కనిపించిన సూత్రమె సిమిలియా, ఆ సూత్రం మీద అనెక పరిశోధనలు చేసి అప్పటి వైద్యవిదానాలన్నిటిని పరిశీలించి, పరిశోదించి వాటి యొక్క విదివిదానాలను విశ్లెషించి, లాభనష్టాలను, పరిమితులను సంపూర్ణంగా వివరించుటనె కాదు ప్రతిదాని పరిదులు సూచిస్తు అన్నింటికంటె మేటిగా సంపూర్ణ స్వస్థతను చేకూర్చి, సైడ్ ఎఫెక్ట్స్ లేని, అన్ని రోగాలను చికిత్స చేసే విధంగా సూత్రాలను రాసి, మందులను కనిపెట్టిన మహా మేధావి హానిమన్ హెూమియోను అప్పటిలో అందరు విభెదించినా ధైర్యాన్ని కోల్పోకుండా హెూమియోపతి మంచి వైద్యవిధానమని విభెదించిన మనసులను కూడ్ తన వివరణ ద్వార గెలుచుకుని వారుకూడ హెూమియో బాటలో నడిచేలా చేసిన గోప్ప ధార్మికుడు హానిమన్ సమాజంలో అదుపు తప్పి విపరీతముగా రోగాలు ప్రబలి, జీవితాలను చీకటి మయమౌతున్న ప్రతిసారి వెలుగునిస్తున్న ఏకైక విదానము హెూమియోపతి విదానం. ఆ రోజుల్లో కలరా, లెప్రసి వంటి వ్యాధులు ప్రబలినప్పుడు, ఈ రొజుల్లో చికెన్ గన్యా, సార్స్ స్వైన్ ఫ్లు, కోవిడ్ వంటి మహమ్మారీలను మట్టుబెట్టిన మెలిమి విదానం, హెూమియోపతి అలాగె దీర్ఘకాలిక వ్యాధులను, దాని వలన కలిగిన సంక్లిష్టాలను, సంపూర్ణంగా శాశ్వతంగా నిరోధించె ఏకైక విదానం, ఒకప్పుడు 10శాతం ప్రజలు వాడుతున్న, ఇప్పటి లెక్కలు ప్రకారం డబ్లూహెచ్‌ఓ లేక్కలప్రకారము 50-60 ప్రజలు హెూమియోపతికి మొగ్గు చుపుతున్నారంటె మనం అర్థం చెసుకోవచ్చును హెూమియోపతి గోప్పదనాన్ని, ఇంకా కోంత అవగాహన లేక, అపోహలతో వెనుక పడుతున్న ఈ వైద్యాన్ని ముందుకు తీసుకెళ్ళడములో హానిమన్‌ని ఆదర్శంగా తీసుకుని హానిమన్ వైద్యాలు ముందుకెళ్లాని ఆశిస్తు తద్వార రోగుల జీవితాల్లో వెలుగును నింపుతు ప్రత్యామ్నాయ వైద్యంగా ఇంకా ఎదగాలని ఆరోగ్యసమాజ నిర్మాణంలో ముందుండెలా కృషి చెసి, 270 సంవత్సరాల నుండి ఓకేలా ఉన్న ఈ వైద్యాన్ని నిర్మించిన హానిమన్‌కి నిజమైన నివాలి అర్పించాలని, ఆయన కన్న కలలు నిజం చేయుట ద్దారా అందరూ ఆనందపడాలని ఆశతో.. హెూమియోపతి డాక్టర్ కరుణాకర్.

# నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి కృషి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పార్టీ సభ్యులందరూ కృషి చేయాలని బిజెపి నాయకులు బెల్లంకొండ మాల్యాద్రి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సాయిబాబా మందిరావరణలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ క్రియాసాలుగా సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో నియోజవర్గంలోని 8 మండలాల్లో సంపూర్ణ కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు మన రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు మారెళ్ళ బ్రహ్మారెడ్డి, రాష్ట్ర నాయకులు ముక్కు రాధాకృష్ణ గౌడ్, మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి, భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి, గడ్డం ప్రసాద్, మన్నేటి శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి, 8మండల అధ్యక్షులు మండలాధ్యక్షులు రంగారావు, పులిచర్ల నారాయణరెడ్డి, వడ్డే శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పైలేరియా మందుల పంపిణీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరులోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం బోదకాలు వ్యాధిగ్రస్థులకు వైద్యాధికారులు మందుల కిట్లను పంపిణీ చేశారు. ఈ పిహెచ్‌సి పరిధిలో 92మంది బోదకాలు వ్యాధిగ్రస్థులు ఉండగా ప్రభుత్వం సరఫరాచేసిన మందుల కిట్‌లను వైద్యాధికారులు డాక్టర్ పి.అనూషాకుమారి, డాక్టర్ టి.జె.దేవానంద్‌లు పంపిణీ చేశారు. ఈ మందులు క్రమం తప్పకుండా జాగ్రత్తగా వాడుకోవాలని వైద్యాధికారులు సూచించారు. మందులను ఏవిధంగా వాడుకోవాలో వారు వివరించి మందుల వాడకంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మలేరియా సబ్‌యూనిట్ అధికారి షేక్ ఖాదర్‌బాషా, పిహెచ్‌ఎన్ బి.శైలజ, హెల్త్‌సూపర్‌వైజర్ షేక్ సైదా, హెల్త్‌అసిస్టెంట్ టి.చెంచునాగేంద్ర, ఆశా కార్యకర్తలు, బోదకాలు వ్యాధిగ్రస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని కలిసిన వెంకటేష్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఒకటో డివిజన్ కొత్త కాలువ సెంటర్, నారాయణ రెడ్డి పేట పరిధిలో మంగళవారం జరిగిన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమం లో యువ నాయకుడు జగిలింకి వెంకటేశ్వర్లు మిత్రబృందంతో కలిసి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఒకటో డివిజన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల్లో చేస్తున్నం దుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉచిత శిక్షణ

**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలంలోని స్థానిక సీడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థలో యువతి యువకులకు కంప్యూటర్, సోలార్, ఫ్యాషన్, డిజైనింగ్, కోర్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన 18 నుంచి 40 ఏళ్ల వయస్సు కలిగినవారు 9441767176, 9908217465, ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

## వ్యవసాయ కళాశాల ఆవరణలో అగ్నిప్రమాదం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల ఆవరణలో బుధవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కళాశాల ఆవరణలో ఉన్న గడ్డికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకో వడంతో మంటలు వ్యాపించి పలు రకాల చెట్లు దగ్ధమయ్యాయి. గమనిం చిన సిబ్బంది విద్యార్థులు మంటలను అదుపు చేసే ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో కళాశాల యాజమాన్యం ఉదయగిరి అగ్నిమాపక కేంద్రా నికి సమాచారం అందించడంతో వారువచ్చి మంటలను అదుపు చేశారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఆర్టీసీ డిపోకు సంబంధించి డయల్‌యువర్ డిఎం కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తా మని స్థానిక డిపోమేనేజర్ కరిమున్నీసా బేగమ్ పేర్కొన్నారు. ఆర్టీసీకి సంబంధించి ఏదేని సమస్యలున్నా, బస్సుల సమస్యలున్నా ఈ కార్యక్రమంలో తమకు ఫోన్ చేస్తే నమోదు చేసుకొని పరిష్కారానికి తగు చర్య లు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. గురువారం ఉదయం 11 నుండి 12గంటల లోపు 9959225645 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఆమె ఆత్మకూరు ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రజలను, ప్రయాణీకులను కోరారు.

## గ్యాస్ ధర పెంపుపై సీపీఎం నిరసన ర్యాలీ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్యాస్ ధర పెంపుపై ఆత్మకూరులో బుధవారం వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఆత్మకూరు సిపిఎం నేతలు. సీపీఎం కార్యాలయం నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు గ్యాస్ ధరలు తగ్గించాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఓ వాహనంపై గ్యాస్ సిలిండర్లు కట్టి ఆ వాహనాన్ని తాళ్లతో లాగుతూ తమ నిరసన తెలిపారు.. ప్రజలకు భారంగా మారిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం నేతలు తెలిపారు. ప్రజలకు గత ప్రభుత్వాల కన్నా తక్కువ ధరలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వాలు మాట తప్పారని వారు తెలిపారు. ఇప్పటికే స్మార్ట్ మీట్లతో ప్రజలు బెంబేలెత్తుతూ ఉంటే గోరుచుట్టుపై రోకలి పోటు లాగా గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారం మోపుతున్నాయని తెలిపారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని అలాగే ప్రజలకు భారంగా మారిన నిత్యవసర సరుకుల ధరలు కూడా వెంటనే తగ్గించాలని వారు కోరారు. లేకుంటే దేశవ్యాప్తంగా తమ పార్టీ నిరసన చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, జిల్లా కౌలు రైతుల సంఘం నేత లక్ష్మీపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సందాని, ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు యస్దాని, ఐద్వా కమిటీ నాయకురాలు గుల్జార్ బేగం, సీపీఎం నేతలు పద్మ, రమణయ్యలు హాజరయ్యారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ప్రాజెక్టు, నెల్లూరు వారు పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా బాలాజీ నగర్ సెక్టార్‌లోని రాయపు హెచ్‌డబ్ల్యు-1, 2 అంగన్వాడి సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ కె.లక్ష్మీదేవి మాట్లాడుతూ.. గర్భవతులు బాలింతలు, సంరక్షకులకు మొదటి 1000 రోజులలో తీసుకోవలసిన పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గర్భస్త సమయంలో తల్లి తీసుకునే ఆహారమే బిడ్డ ఆరోగ్యానికి రక్ష అని ఆ బిడ్డ పెరిగి పెద్ద అయ్యాక కుడా అదే ప్రభావితం చేస్తుంది కనుక పోషకాహారం తీసుకోవటం అత్యంత ప్రధానమని తెలియజేశారు. అలాగే గర్భధారణ సమయంలో కనీసం 4సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలి ఐరన్, పోలిక్ యాసిడ్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలి తగినంత విశ్రాంతి తీసుకోవాలి మానసికంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండాలి తల్లి మానసిక ఆరోగ్యం బిడ్డ ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని తెలియజేశారు. అలాగే సెక్టార్ సూపర్వైజర్ ఎం.స్వరూప మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన తర్వాత గంట లోపు తల్లిపాలు ఇవ్వాలి మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమె పట్టించాలి అని, తల్లి పాలు పుష్కలంగా రావటానికి తల్లి సరియైన పోషకాహారం తీసుకోవాలని వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని 6 నెలల తర్వాత తల్లి పాలతో పాటు అనుబంధ పోషకాహారం బిడ్డకు తినిపించాలి తెలియజేశారు. అదేవిధంగా గర్భవతులు, బాలింతలు, 0 నుండి 2 సంవత్సరాల పిల్లల గృహ సందర్శన చేసి తల్లిపాలు, అనుబంధ పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే వ్యాధి నిరోధక టీకాల షెడ్యూల్‌లను (ఎంసీపీ కార్డు) పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు అరుణమ్మ జయలక్ష్మి, ముకుంద, వాణి, పద్మ, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీపై అవగాహన




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్‌ఈపి) -2020పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత ముఖ్యఅతిథిగా హాజరై, (ఎన్‌ఈపి) లక్ష్యాలు, అమలు విధానాలపై విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. 'నూతన విద్యా విధానం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా రూపొందించబడింది. విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తు కోసం చురుకుగా ముందుకు రావాలి' అని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా, కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆచార్య టీజీ అముతవల్లి, నూతన విధానంలోని ముఖ్యాంశాలు, వాటి అమలులో ఎదురయ్యే సవాళ్లను లోతుగా వివరించారు. విద్యా రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో (ఎన్‌ఈపి) 2020 కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.మధుమతి, (యుటిఎస్‌ఏహెచ్) కోఆర్డినేటర్ డాక్టర్ జి.విజయలక్ష్మి, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ ఆచార్య జి.విజయానంద కుమార్ బాబు, డాక్టర్ ఆర్.ప్రభాకర్, డాక్టర్ ఎస్‌బి భగవాన్, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు ఎర్రబల్లి పాలెంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు ధోజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. రాతికోట తిరుమలయ్య సుజాత దంపతులు వారి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా కార్యక్రమాన్ని జరిపించారు యాగ్నిక స్వామి సునీల్ స్వామీజీ ఆలయ అర్చకులు రంగనాథ ఆచార్యుల ఆధ్వర్యంలో ముందుగా ధ్వజస్తంభాన్ని శుద్ధి చేశారు ధ్వజస్తంభాన్ని అలంకరించి గరుడ చిత్రాన్ని సమాయత్తం చేశారు. అంటే స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానించేందుకు గరుత్మంతుని పంపుతున్నట్లుగా ఆ గరుడని జెండాను ధ్వజస్తంభం పైకి పంపారు అంటే దేవతలు అందరికీ ఆహ్వానం అందించి ఆయన స్వామివారి కార్యక్రమాలకు హాజరవుతారని నమ్మకం ప్రజారోహణ సమయంలో గరుత్మంతునికి ఏర్పాటు చేసే గరుడ ముద్దలను నైవేద్యంగా సమర్పించి ఆ నైవేద్యాన్ని సంతానం లేని మహిళలకు ప్రసాదంగా పంచిపెడతారు. ఆ ప్రసాదాన్ని స్వీకరించిన మహిళలు సంతానవంతులై స్వామి వారి కృపకు పాత్రులు అవుతారని భక్తుల విశ్వాసం ఈ బ్రహ్మోత్సవాలు జరిగే కాలమంతా ఎలాంటి విఘ్నాలు లేకుండా సజావుగా జరిగేందుకు దేవతలందరూ బ్రహ్మోత్సవాలను పరిశీలిస్తుంటారని నమ్మకం భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తి ప్రపత్తులతో కనులారా దర్శించి సంతానం లేని మహిళలు గరుడ ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త గణపం సుదర్శన్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉభయదాతల కుటుంబ సభ్యులు రాతికోట కళ్యాణ్ సతీమణి హేమలత ఆలయ కమిటీ సభ్యులు భక్త బృందం గ్రామ ప్రముఖులు తదితరులు ఉన్నారు.

# చెరువుల సుందరీకరణ పనులు త్వరలో పూర్తి చేస్తాం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామ కొలను పథకంలో భాగంగా ఆత్మకూరు డివిజన్లో జరుగుతున్న చెరువుల సుందరీకరణ పనులను త్వరలో పూర్తి చేస్తామని జల వనరుల శాఖ ఈఈ జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక డిఈ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో ఏడు చెరువులకు సుందరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. ఆత్మకూరు మండలంలో బోయిళ్ళ చేరివెళ్ల పనులు పూర్తికాగా చేజర్ల చెరువు పనులు ప్రారంభం కాలేదు అన్నారు. మిగిలిన చెరువుల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఉదయగిరి ఆనకట్టకు తొమ్మిది కోట్లు నిధులు మంజూరు కాగా నాలుగు కోట్లతో పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందించిన ఎంఈఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి నార్త్ పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నవోదయ ప్రవేశ పరీక్ష నందు అర్హత సాధించిన విద్యార్థిని అభినందించారు. తదుపరి ఎస్సే 2 పరీక్షలను పరిశీలించి పరీక్షల అనంతరం విద్యార్థులకు ప్రతిరోజు లైబ్రరీ బుక్స్, ఫిక్టోరియల్ డిక్షనరీలు అందజేసి వారు పూర్తి అవగాహనతో ఏకాగ్రతతో చదివేటట్లు చూడాలని, తమ క్యాచ్మెంట్ పరిధిలోని 5 సంవత్సరాల నిండిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులకు ప్రభుత్వం అందజేయుచున్న సివి రామన్ విద్యార్థుల కిట్స్, తల్లికి వందనం, నాణ్యత గల మధ్యాహ్న భోజనం, హామీతో కూడిన నాణ్యమైన విద్య లాంటి పథకాలను తెలియజేయాలని మరియు వేసవి సెలవులలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రతిరోజు విద్యార్థులకు తెలియజేస్తూ చల్లని మంచినీటి సదుపాయం కల్పించాలని తెలియజేశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.

## సీసీ రోడ్లను పరిశీలన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో బీసీ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు పరిశీలించారు. వింజమూరు పంచాయతీ పరిధిలోని అభివృద్ధిలో వెనకబడిన బీసీ కాలనీ మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమని ఆ ప్రాంతవాసులుపేర్కొంటున్నారు భవిష్యత్తులో అన్ని ప్రాంతాలలో అవసరమైన చోట రహదారి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సీసీ రోడ్డుకు భూమి పూజ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని సున్నంవారిచింతల గ్రామంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ బయన్న సీసీ రోడ్ పనులకు పూజ చేసి ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తూ, నడవడానికి కూడా చాలా ఇబ్బందిగా వుండే రోడ్డు ఈరోజు ఎమ్మెల్యే గారి చొరవతో సీసీ రోడ్ శాంక్షన్ చేపించి రోడ్ వేయించడం మాకు చాలా ఆనందంగా వుంది. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఏదైనా అభివృద్ధి పనులు చేయాలన్న తెలుగుదేశం పార్టీకే సాధ్యమని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, మండల కన్వీనర్ బయన్న గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలా రమేష్, రవి, కొండయ్య పాల్గొన్నారు.

## ఆరోగ్య భద్రతపై అవగాహన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆరోగ్య భద్రతపై అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సిడిపిఓ సునీత పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని యాదవ్ పాలెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పౌష్టిక ఆహార పక్షోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. పిల్లల్లో ఊబకాయం తగ్గించేందుకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయాలన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలు ఈనెల 22వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించి గర్భవతులు బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు.

# గంగిరెడ్డిపాలెం పంచాయతీ ప్రజల కల నెరవేరునున్న వేళ



**వింజమూరు/కలిగిరి, మేజర్‌న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా సమస్యతో సతమతమవుతున్న గంగిరెడ్డిపాలెం పంచాయతీ ప్రజల కాల నెరవేరుతున్న వేళ ఆసన్నమైనదని ప్రజలు భావిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన ఏఈఈ ప్రసాద్, డీఈఈ విశ్వేశ్వరరావు గ్రామానికి చేరుకుని సమస్యను పరిశీలించారు. పంచాయతీలోని బట్టువారిపాలెం గంగిరెడ్డిపాలెం రెండు గ్రామాల మధ్యనున్న వాగు వర్షాకాలం తీవ్ర సమస్యగా మారేది వాగు వచ్చిందంటే అటువైపు వారు అటే ఎటువైపు వారి ఇటే ఉంటూ ఇబ్బందులు ఎదుర్కొనేవారు. పాఠశాలలకు వెళ్లాల్సిన వారు కానీ అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు కానీ ఎంతో వ్య య్యప్రాయాసలకు గురికావలసి వచ్చేది అధికంగా వర్షాలు కురిసినట్లయితే నాలుగు ఐదు రోజులు ఆ వాగు ఉధృతిగా ఉండే అటువారిటుకు వెళ్లే పరిస్థితి లేక అగమ్య గోచరంగా ఉండేది ఎంతో మంది నాయకులు వచ్చారు.. చూశారు.. వెళ్లారు గాని సమస్య మాత్రం అలాగే ఉండిపోయింది. పంచాయతీ సర్పంచ్ ఎస్ మాధవ ఏ విధంగానైనా ఈ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలనే పట్టుదలతో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి సమస్యను పూర్తిగా వివరించారు అదేవిధంగా ఇటీవల కురిసిన వర్షానికి ఎమ్మెల్యేలు తీసుకొని వెళ్లి సమస్యను స్వయంగా చూపించారు. స్పందించిన ఎమ్మెల్యే కాకర్ల సమస్యను తప్పక పరిష్కరిస్తానని మాట ఇచ్చాడు మాట మేరకు ఆ బ్రిడ్జి నిర్మాణం ఇప్పుడిప్పుడే పరిశీలన దశలో ఉంది తదుపరి అంచనా వేయడం టెండర్ ప్రక్రియ జరగడం తరువాయి కార్యక్రమాలుగా ఉన్నాయి. అన్ని పూర్తి చేసుకొని ఈసారైనా ఈ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని పంచాయతీ ప్రజలు ముఖ్యంగా బట్టువారిపాలెం గంగిరెడ్డి పాలెం గ్రామస్తులు ఎంతో ఆశాభావంతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామస్తులు లింగాలదిన్నె వెంకటేశ్వర రెడ్డి గ్రామస్తులు ఉన్నారు.

# హోమియోపతి దినోత్సవ శుభాకాంక్షలు : బీజేపీ నేత మహేంద్ర యాదవ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనిమన్ జన్మదినం సందర్భంగా (ఏప్రిల్ 10)న ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ మహేంద్ర యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచంలో రెండవ అతి పెద్ద వైద్య విధానం హోమియోపతి అని, దీర్ఘకాలిక వ్యాధులలో సైడ్ ఎఫెక్ట్స్ లేని హోమియో వైద్యం మంచి ఫలితాలను ఇస్తుందని, రాష్ట్రంలో 6 కళాశాలల ద్వారా హోమియో వైద్య విద్యను అభ్యసిస్తున్నారని, కరోనా మహమ్మారి సమయంలో ప్రివెంటివ్ మెడిసిన్‌గా కేంద్ర రాష్ట ప్రభుత్వలు హోమియోపతి మందులు యుద్ధ ప్రాతిపదికన పంపిణీ చేయడం ద్వారా కరోనాని అరికట్టడంలో హోమియో వైద్య విధానం ఎంతగానో దోహదపడిందని తెలిపారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వలు గ్రామీణ ప్రాంతాలలో కూడా ఈ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో హోమియోపతి వైద్యులు నియామకం చేయాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న ఆంధ్ర ప్రదేశ్ హోమియోపతి కౌన్సిల్ బోర్డు మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషితో ఏర్పాటుకు మార్గం సుగమమైంది అని అన్నారు. అన్ని ఆర్టీసీ కార్పొరేషన్స్‌లో హోమియో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. నేషనల్ ఆయుష్ మిషన్, స్టేట్ అన్యువల్ యాక్షన్ ప్లాన్ ద్వారా రాష్ట్రంలో అన్ని హోమియో వైద్య కళాశాలలను, ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని కోరారు. 2014 నుంచి మోదీ సర్కారు ఆయుష్ కృషి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా కూడా ఆయుష్ సేవలను అందుబాటులోకి తీస్కొని రావాలని ఆయన సూచించారు. తన సొంత హోమియో క్లినిక్ (నమో హోమియో క్లినిక్-నెల్లూరు) ద్వారా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా మందులు అందిస్తున్నామని డాక్టర్ తెలిపారు.

### సరైన సమాచారం ఆర్డర్ లేకుండానే ..

# ల్యాబ్ టెక్నీషియన్‌కు జీతాలు ఎలా పెట్టగలం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** సరైన సమాచారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండానే తాను 18 నెలలకు ల్యాబ్ టెక్నీషియన్ రసూల్ సాహెబ్ కు జీతాలు ఎలా పెట్టగలనని జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. రసూల్ సాహెబ్ కక్షపూరితంగానే తనపై ఆరోపణలు చేయడమే కాక, పలువురిని ప్రలోభపెట్టి వారి చేత కూడా ఆరోపణలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జలదంకి పిహెచ్సిలో డాక్టర్ విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలదంకిలో కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తూ వర్క్ అడ్జస్ట్ మీద 2022వ సంవత్సరంలో జలదంకి నుంచి సర్వాయిపాలెం పిహెచ్సికి రసూల్ సాహెబ్ వెళ్ళాడన్నారు. అక్కడ ఎన్ని రోజులు పనిచేశారో, ఆ తరువాత ఎక్కడెక్కడ పని చేశారో సరైన సమాచారం, ఆధారాలు లేకుండా తాను 18 నెలలకు జీతాలు ఎలా మంజూరు చేయించగలనని డాక్టర్ రసూల్ సాహెబ్ తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 7న జలదంకి పీహెచ్సీలో జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేశారని, ల్యాబ్ టెక్నీషియన్ రసూల్ సాహెబ్ విషయంపైనే విచారణ జరిగిందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు అడిగిన సమాచారాన్ని అంతా ఇచ్చామని అధికారులు తీసుకునే చర్యలకు తాము కట్టుబడి ఉంటామన్నారు. అయితే ఇటీవల బీజేపీ నాయకులు పూర్తి సమాచారం తెలుసుకోకుండానే విలేకరుల సమావేశం నిర్వహించి, ల్యాబ్ టెక్నీషియన్ కు 18 నెలల జీతం ఇవ్వలేదని ఆరోపణలు చేయడమే కాక, ల్యాబ్ టెక్నీషియన్ చనిపోతే బాధ్యులు ఎవరంటూ విలేకరుల సమావేశంలో మాట్లాడడం తనకు ఎంతో బాధ కలిగించిందని డాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా, సరైన రికార్డ్ లేకుండా, రసూల్ సాహెబ్ ఎక్కడ పనిచేశారో పూర్తిస్థాయి సమాచారం లేకుండా తాను 18 నెలలకు ఎలా జీతాలు పెట్టగలనన్నారు. సర్వాయిపాలెం నుంచి జలదంకి డిప్యూటేషన్ పై వచ్చిన ల్యాబ్ టెక్నీషియన్ వెంకటరమణయ్య జలదంకి పిహెచ్సి నుంచి రిలీవై మరలా సర్వాయిపాలెం లోనే విధులకు వెళ్లాడన్నారు. అప్పటినుంచి జలదంకి పీహెచ్సీలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు ఖాళీగా ఉందని, ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా తాను తెలియజేశాను అన్నారు. ఇవన్నీ పట్టించుకోకుండా బిజెపి నేతలు ఏకపక్షంగా ఆరోపణలు చేయడం తనకు ఎంతో బాధను కలుగజేసింది అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు రసూల్ సాహెబ్ ను జలదంకి పీహెచ్సీలో జాయిన్ అవ్వాల్సిందిగా చెప్పినా కూడా విధులకు హాజరు కాకపోతే తాము ఏమి చేయగలమంటూ డాక్టర్ పేర్కొన్నారు. ఇక్కడ జరిగింది ఒకటైతే ప్రజలలో పలు రకాలుగా అపోహలు కలగాయని ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడానికి విలేకరుల సమావేశం నిర్వహించాల్సి వచ్చిందన్నారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ నిర్ణయాలతోనే నిధులు ఖర్చు చేయడం అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ప్రతి దానికి బిల్లులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు శివకుమార్ ఆచారిని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ కుక్కలగుంటలో అనారోగ్యంతో బాధపడుతున్న రంగనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ ఇలాపాక శివ కుమార్ ఆచారిని బుధవారం వారి నివాసానికి వెళ్లి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా శివకుమార్ ఆచారి ఆరోగ్య వివరాలను చంద్రశేఖర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అయన వారికి సూచించారు. భగవంతుని ఆశీస్సులతో శివకుమార్ ఆచారి త్వరగా కోలుకోవాలని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని చంద్రశేఖర్‌రెడ్డి ఆకాంక్షించారు.

# ఆమంచర్లలో వ్యవసాయ పరికరాలు పంపిణీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల గ్రామంలో వ్యవసాయ పరికరాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారిని పి.సత్యవాణి సహాయ వ్యవసాయ సంచాలకులు శేషగిరిరావు, సహాయ వ్యవసాయ సంచాలకులు నందం శ్రీనివాసులు మండల వ్యవసాయ అధికారి నాగమోహన్ నెల్లూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు హాజరైనారు జిల్లా వ్యవసాయ అధికారిని ద్వారా వ్యవసాయ పనిముట్లు మండలంలోని అందరి లబ్ధిదారులకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆమంచర్ల టిడిపి నాయకుడు వేణు నాయుడు గొల్ల కందుకూరు నుండి శివకుమార్ రెడ్డి, అన్ని గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 15 తైవాన్ స్ప్రేయర్లు, ఒక రోటవేటరు, కల్టివేటర్లు లబ్ధిదారులకు అందజేశారు.

# శ్రీ గాయత్రి స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీ గాయత్రి విద్యామందిర్‌లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహ్మదాపురం హైస్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు రామమూర్తి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా యూకేజీ నుండి ఫస్ట్ క్లాస్ కు, ఐదో తరగతి నుండి ఆరో తరగతికు వెళ్లే విద్యార్థులను మొమెంటోలు, సర్టిఫికేట్లతో ఘనంగా సన్మానించారు. అలాగే ఐఐటిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, అలాగే స్పైక్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్లతో సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తమ విద్యార్థులు చదువుతో పాటు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సైతం ముందుంటారన్నారు. ఇంతటి సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు, బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో రైతులు సంతోషంగా వున్నారు

- వరి రైతులను ఆదుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు
- ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే రైతుల బ్యాంక్ అకౌంట్లలో డబ్బులు జమ
- గతంలో ధాన్యం డబ్బుల కోసం కలక్టరేట్ వద్ద ధర్నాలు చేస్తే ఆరేడు నెలలకు డబ్బులు వచ్చేవి
- కూటమి ప్రభత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కోవూరు నియోజవర్గ రైతులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవ కారణంగానే వరి ధాన్యం విక్రయించిన 24గంటలలో ప్రభుత్వం రైతులకు డబ్బులు చెల్లించిందంటున్నారు కోవూరు నియోజజకవర్గ రైతులు. విడవలూరు మండల కేంద్రంలో రైతులు, రైతు సంఘ నాయకుల ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తూ మాతూరు శ్రీనివాసులు రెడ్డి, పోలిరెడ్డి అశోక్ రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, మడపర్తి చంద్ర మోహన్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో రైతులు కలక్టరేట్ వద్ద ధర్నాలు చేస్తే గానీ ధాన్యం డబ్బుల వచ్చేవి కావన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో 24 గంటలలోనే ధాన్యం అమ్మిన డబ్బులు రైతుల ఖాతాలో జమ అవడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఇందంతా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి చొరవ కారణంగానే సాధ్యమైందన్నారు. కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాళెం మండలం నుంచి 4వేల టన్నుల 375 క్వింటాళ్లు, కోవూరు మండలం నుంచి 10వేల 894 క్వింటాళ్లు, కొడవలూరు మండలం నుంచి 8వేల 595 క్వింటాళ్లు, విడవలూరు మండలం నుంచి 11 వేల 244క్వింటాళ్లు, ఇందుకూరుపేట మండలం నుంచి 2వేల 533 క్వింటాళ్లు ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలు తెలిపారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం దాదాపు 83 వేల టన్నుల ధాన్య సేకరణ జరిగితే ఒక్క కోవూరు నియోజకవర్గం నుంచే రికార్డు స్థాయిలో 37 వేల టన్నుల 621 క్వింటాళ్ల ధాన్య సేకరణ చేయడం గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. ఎన్నికలప్పుడు అన్నదాతలను ఆదుకుంటామని చేసిన హామీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నిలబెట్టుకున్నారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో లారీల కొరత, ఖాళీ గోనె సంచులు దొరకక అన్నదాతలు అల్లాడే వారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ సంవత్సరం ఎలాంటి యిబ్బందులు రాలేదన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తూ క్షేత్ర స్థాయిలో రైతులు ఎదుర్కుంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తెచ్చి సహకరించిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, జిల్లా అధికారుల సంపూర్ణ సహకారంతో 80 శాతం మంది రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకున్నారన్నారు. ఈ సమావేశంలో గునపాటి వరదారెడ్డి, మల్లికార్జున రెడ్డి, మాతూరు ప్రభాకర్ రెడ్డి, గోపి, మడపర్తి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల హక్కులకై పోరాడుదాం

- ఫిష్ కాన్ వ్యవస్థాపక అధ్యక్షులు అర్జు దాస్




**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని మినర్వా హొటల్‌లో బుధవారం కోస్తా జిల్లాల నేతలతో ఫిష్ కాన్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిష్ కాన్ రాష్ట్ర డైరెక్టర్ అర్జు లిదాస్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. మన హక్కులకై మనం పోరాడకపోతే భవిష్యత్తు తరాలకు మనం తీరని ద్రోహం చేసినట్లు అవుతుందని, దేశంలో ఇంకా వెనకబడి ఉన్నవారిలో మత్స్యకార కుటుంబాలేనని, మన మనుగడ కోసం భవిష్యత్తు తరాల కోసం పార్టీలకు అతీతంగా మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మత్స్యకార కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాల కు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శేషయ్య మాట్లాడుతూ.. చెప్పుకునే దానికి తమ పాండవుల వంశంలో పుట్టామని తరతరాల నుండి తమ కులానికి తీరని అన్యాయం జరుగుతున్నదని, ఇందుకు పాలకులేనని పేర్కొన్నారు. నేటి సమాజంలో దేనికి తగ్గకుండా బ్రతికే కుటుంబాల్లో మత్స్యకారి కుటుంబాలు ఉన్నాయన్నారు. ఫిష్ కాన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ.. సాధించే సత్తా దీక్ష మత్స్యకారులకు ఉందని, మన సమస్యలపై మనమే పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల మత్స్యకార నేతలు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రోజురోజుకు పెరుగుతున్న వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని మాల మహానాడు నగర అధ్యక్షుడు కమతం అశోక్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన వద్ద బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాల మహానాడు ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతగా స్థానిక ప్రజల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మాల మహానాడు నగర అధ్యక్షుడు కమతం అశోక్ మాట్లాడుతూ.. మూడు నెలలపాటు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రతిరోజు మినరల్ వాటర్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రతి ఆదివారం స్పెషల్‌గా ఒక జ్యూస్‌ను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వాదనాల వెంకటరమణ, కొత్తకోట కిరణ్, గణేష్, వడ్లమూడి రమేష్ చౌదరి, మంది పాటి శ్యామ్, చంద్రగిరి అశోక్, వైఎస్ చౌదరి, ఉన్నం మహేష్‌లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయినిగా ఉత్తమం

- నైపుణ్యంగా కలం
- నాయకురాలిగా గళం
- నిన్న కలంఛాంపియన్, నేడు కలంభూషణ్ కైవసం
- నాగేశ్వరమ్మకు అభినందనలమయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయినిగా అత్యంత అంకితభావంతో బోధనలు గావిస్తూ ప్రభుత్వం నుండి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పార్లపల్లి నాగేశ్వరమ్మ కాట్వానాయకురాలుగా గళం విప్పుతూ గుర్తింపు పొందుతుండగా రచయితగా రాణిస్తూ తన ప్రతిభతో అనేక పురస్కారాలు పొందడంతోపాటు ఆమె ప్రతిభా, నైపుణ్యాలతో అంతర్జాతీయ స్థాయిలో కొంతకాలం క్రితం కలంఛాంపియన్‌గా ఎంపికై అరుదైన పురస్కారాన్ని ఆన్‌లైన్‌ద్వారా పొందగా తాజాగా కలంభూషణ్ బిరుదుతో సత్కార పురస్కారం పొందగా వివిద వర్గాల వారు అభినందనల పరంపర సాగిస్తున్నారు. ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం పొంగూరుకు చెందిన రిటైర్డ్ టీచర్ పార్లపల్లి సుబ్బరాయుడు-రత్నమ్మల కుమార్తె కోలా శ్రీహరి రావు సతీమణి అయిన నాగేశ్వరమ్మ నెల్లూరులోని కార్పోరేషన్‌స్కూల్లో ఉపాధ్యాయినిగా పని చేస్తుంది. ఆమె ఉపాధ్యాయవృత్తిలో కొనసాగుతూ తీరికవేళల్లో అనేకానేక రచనలు చేస్తూ పలు సంస్థల నుండి ప్రశంశాపురస్కారాలు అందుకుంటూ ఆకాశవాణి రేడియో ద్వారా కూడా ఆమె కవితలు జనాలకు విన్పించారు. అనేక పత్రికల్లో ఆమె ప్రావీణ్యతారచనలను ప్రచురించారు. కాగా హైదరాబాదు కేంద్రంగా 'కలంస్నేహం' అనే ఒక సంగీత,సాహిత్య సామాజికసేవా సంస్థ అంతర్జాతీయస్థాయిలో అనునిత్యం సాహితీవేత్తలను, సంగీత కళాకారులను ప్రోత్సహిస్తుంటారు. ఈ కలంస్నేహం సంస్థకు అనుబంధంగా కథాస్నేహం, స్వరస్నేహం, చిత్రస్నేహం, నాట్యస్నేహంలను సంస్థ అధ్యక్షుడు, సంగీతదర్శకుడు శ్రీమాన్‌గోపాల్‌ఆచార్య నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ అలంకారాలు, విపంచికలు, ప్రయాగ, మరో చరిత్ర, వేకువతార, శిశిరాలు తదితర అంశాలతో ప్రతి ఉదయం కవితా అంశం ఇచ్చి కవిత్వం రాసిన వారికి సాయంత్రానికి సమూహంలో ఫలితాలు వెల్లడి చేస్తుంటారు. ఈ సమూహంలో పార్లపల్లి నాగేశ్వరమ్మ అనతికాలంలోనే 50రచనలు చేసి అద్వితీయప్రతిభ కనబరిచారు. దాంతో ఆమెను కలంఛాంపియన్‌గా ఎంపికచేసి బిరుదు ప్రదానం చేసిన శ్రీమాన్ గోపాలాచార్య ఆన్‌లైన్‌లో ప్రశంశాపత్రం అందజేయగా తాజాగా ఆమె 100కవితలు రచించి కలంభూషణ్ పురస్కారం పొందారు. ఆమె పలుదపాలు ఈసంస్థ ద్వారా బెస్ట్‌వన్‌ఆఫ్‌దివీక్‌గా ఎంపికచేసి పురస్కారాలు అందజేస్తుండేవారు. ఈదపా కలంఛాంపియన్, కలంభూషణ్ బిరుదులు ప్రధానం చేయడంతో నాగేశ్వరమ్మ సంస్థ అధ్యక్షుడు గోపాలాచారి, జాతీయ గౌరవాధ్యక్షురాలు అరుణకుమారి, ఉపాధ్యక్షురాలు హరిరమణి, జాతీయ ప్రధానకార్యదర్శి గీతాశ్రీస్వర్గం, జాతీయ కోశాధికారి సావిత్రీరవిదేశాయ్‌లకు నాగేశ్వరమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సాహిత్యాభిలాషతో తాను రచనలు చేస్తుండగా తనను ప్రోత్సహిస్తున్న సంస్థ ప్రతినిధులు తాను మరింతగా రచనలు చేసేందుకు సమాయత్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తనకు కలంభూషణ్ బిరుదు రావడం అత్యంత సంతోషదాయకంగా ఉందని నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ బిరుదుపొందిన, ఏపికాట్వా జిల్లా ఉపాధ్యక్షురాలుగా కూడా అత్యంత చురుగ్గా ఉంటున్న నాగేశ్వరమ్మకు ఈ బిరుదు రావడం పట్ల ఆమె సోదరులైన ఉపాధ్యాయులు పార్లపల్లి హజరత్తయ్య (రిటైర్డ్), పార్లపల్లి నాగరాజారావు, పార్లపల్లి సుధాకర్‌రావు, కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, ఏపిడియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, శ్రీరామా నాట్య మండలి అధ్యక్షుడు, ఎల్‌ఆర్‌పల్లి జెడ్పిహైస్కూల్ ఎగ్జిక్యూటివ్‌కమిటీ చైర్మెన్ సోమా వెంకట సుబ్బయ్య, పలువురు సహచర ఉపాధ్యాయులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు, కాట్వా ప్రతినిధులు బంధుమిత్రులు, అభిమానులు అభినందనలతో ప్రశంశలఝుల్లు కురిపించారు. ఆమె ప్రజ్ఞ, విధులపట్ల చిత్తశుద్ధి, నాయకత్వ పటిమ, భర్త, కుటుంబసభ్యులు, బంధుమిత్రల ప్రోత్సాహంతో మరింతగా భవిష్యత్తులో ప్రోత్సాహకాలు, పురస్కారాలు, బిరుదులు పొందాలని వారంతా ఆకాంక్షించారు.

# గ్యాస్ బండ భారం : సీపీఎం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దేశంలోని కోట్లాది పేద మహిళలకు పొగరహిత వంట అవకాశాన్ని అందించాలన్న ఉద్దేశంతో 2016లో పీఎం 'ఉజ్వల యోజన'ను ప్రారంభించారని ధరల పెరుగుదల భారంగా మారుతుందని సీపీఎం నాయకులు దేవిద్రాజు తదితరులు పేర్కొన్నారు. కట్టెల పొయ్యిలో వండే మా తల్లులకి గౌరవంగా జీవించాలన్నదే మా ఉద్దేశం అని కూడా చెప్పారు. అందుకే ఉజ్వల పథకాన్ని ప్రవేశ పెట్టినట్టు ఆనాడు మోడీ భావోద్వేగంతో చెప్పిన తీరు ఇప్పటికీ మహిళలకు గుర్తుందని, ఆ నినాదం ఆయనకూ, ఆయన పార్టీకి రాజకీయంగా ఎంతగానో ఎంతో లబ్ది చేకూర్చిందన్నారు. ఇప్పుడు అదే తల్లులపై బండ రూపంలో భారం మోపారు. ఇప్పటికే రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్యజనం పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. తాజాగా పెరిగిన గ్యాస్‌బండ భారంతో పేద, మధ్యతరగతి జనం ఆరోగ్యంగా ఎలా ఉండగలుగుతారన్నది ప్రశ్న అని పేర్కొన్నారు. పెరిగిన బండ భారం మంగళవారం నుంచే అమల్లోకి వచ్చిందని, దీని ద్వారా పీఎంయూవై లబ్దిదారులకు, ఇతర వినియోగదారులకు ఇది భారమే. ఈ పెంపు గ్యాస్ వినియోగదారులకే కాదు సబ్సిడీ కింద సిలిండర్లను అందిస్తున్న ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపైనా భారం పడనుంది. అదేవిధంగా పెట్రోల్, డీజీల్‌పై రూ.2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని కేంద్రం పెంచింది. ఈ పెంపుతో వినియోగదారులపై ప్రభావం పడదని, ఈ భారాన్ని చమురు మార్కెటింగ్ కంపెనీల భరిస్తాయని కేంద్రం వివరించింది.

# పౌష్టికాహార ప్రయోజనాలు తెలుసుకోవాలి : రాష్ట్ర తెలుగు మహిళ పులిమి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పౌష్టికాహార ప్రయోజనాలను ప్రతి గర్భిణీ, ప్రతి బాలింత, ఇతర మహిళలు కూడా తెలుసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలద్వారా లభించే పౌష్టికాహారం అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి కోరారు. ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరు పట్టణ పరిధిలోని ఎల్‌ఆర్‌పల్లి ఎస్టీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించగా అతిధులుగా పులిమి శైలజారెడ్డి, సిడిపివో సునీలత పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా పులిమి శైలజారెడ్డి ప్రసంగిస్తూ తమ ప్రభుత్వం మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉండాలని పలు సంక్షేమపధకాలు అమలుచేస్తుందని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని పేర్కొన్నారు. అందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యవంతంగా ఉండాలని, ఐసిడిఎస్ సిడిపివో, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇచ్చే సూచనలు తుచ తప్పకుండా పాటించాలని, ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారంతోపాటు వారు సూచించేవిధంగా అందుబాటులో లబించే పోషకవిలువల ఆహారాన్ని కూడా తీసుకోవాలని ఆమె మహిళలను కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ పక్షోత్సవాల సందర్భంగా పౌష్టికాహారం గురించి అవగాహన పెంపొందించాలని శైలజారెడ్డి కోరారు. స్తానిక అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా మాట్లాడుతూ.. తల్లీ, బిడ్డా ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని, ఆరోగ్య సూచనలు పాటించాలని, రక్తహీనత లేకుండా చూసుకోవాలని కోరారు. అనంతరం సిడిపివో సునీలత మాట్లాడుతూ.. ప్రతి తల్లీ, బిడ్డా ఆరోగ్యవంతంగా ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. దాంతోపాటు తమకు అందుబాటులో స్వల్పవ్యయంతోనే లభించే పోషకవిలువల ఆహారపధార్థాలను కూడా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. పౌష్టికాహారం వలన కలిగెడి ప్రయోజనాలను వివరించేలా ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్‌డైరెక్టర్ డాక్టర్ ఏ.నిర్మలాదేవి ఆదేశాలతో ముమ్మరంగా గ్రామగ్రామాన, వాడవాడలా అవగాహనా సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలు,



బాలింతలు తప్పకుండా పౌష్టికాహారం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, సూచనలను పాటించాలని, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆమె కోరారు. అందుబాటులో లభించే పోషకవిలువల ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసులు, అపరాలు తదితరాలను ఆమె వివరించారు. పోషణ్‌పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ, ఎంపిహెచ్‌యివో సిద్ధం సుధాకర్, హెల్త్‌సూపర్‌వైజర్ పార్వతి, ఆశా కార్యకర్త షేక్ మహబూబ్‌జానీ, మెప్మా రీసోర్స్‌పర్సన్ పి.సుష్మ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంపట్ల మహిళలందరికీ అవగాహన : సీడీపీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించడంతోపాటు పౌష్టికాహారం విషయంలో అప్రమత్తం చేయాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పిలుపునిచ్చారు. ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పేరారెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ్‌పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార పక్షోత్సవాల సదస్సును సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో మహిళలు,గర్భిణీలు, బాలింతలతో సదస్సు ఏర్పాటు చేయగా అతిధిగా సిడిపివో సునీలత పాల్గొని ప్రసంగించారు. సునీలత ప్రసంగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌డైరెక్టర్ డాక్టర్ నిర్మలాదేవి ఆదేశాల మేరకు ఈనెల 8వతేదీనుండి పౌష్టికాహార పక్షోత్సవాలను వాడవాడలా, గ్రామగ్రామాన నిర్వహిస్తున్నామని, అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార ప్రదర్శనలు, ర్యాలీలు, శ్రీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలు



తదితరాలన్నింటిని నిర్వహిస్తూ గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించనున్నామని సునీలత పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, మహిళలకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యపరచాలని, అందరూ పౌష్టికాహారం వినియోగించుకొని ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని ఆమె పిలుపునిచ్చారు. గర్భిణీలు, బాలింతలు కూడా తాము ముమ్మరంగా నిర్వహించే కార్యక్రమాల సారాంశం ప్రకారం పౌష్టికాహారం ఆవశ్యకత, ప్రయోజనాలు గురించి తగు పరిజ్ఞానం పొందాలని, తప్పకుండా పోషకవిలువల ఆహారాన్ని తీసుకోవాలని సునీలత కోరారు. గర్భిణీలు పౌష్టికాహారం సక్రమంగా తీసుకుంటే బాలింతగా తల్లీ,బిడ్డా అత్యంత ఆరోగ్యవంతంగా ఉంటారని, రక్తహీనతకు గురికాకుండా ఉండగలరని సిడిపివో పేర్కొన్నారు. తమకు అందుబాటులో లభించే పోషకవిలువల ఆహార పధార్థాలను నిర్లక్ష్యం చేయకుండా భుజించాలని సునీలత కోరారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త వేణుకుమారి, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రికార్డుస్థాయిలో బలోపేతం

- కేంద్రంలో, పలు రాష్ట్రాల్లో అధికారం
- సభ్యత్వంలో ప్రధమస్థానం
- బీజేపీ రాష్ట్రనేత కర్నాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో గత 12సంవత్సరాల్లో భారతీయ జనతా పార్టీ రికార్డు స్థాయిలో బలోపేతమైందని, అటు కేంద్రంలో, ఇటు పలు రాష్ట్రల్లో అధికారం పొందిందని, పార్టీ సభ్యత్వంలో ప్రప్రధమ స్థానంలో నిలిచిందని బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరులోని త్రికోటేశ్వర కళ్యాణమండపంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశంలో కర్నాటి ప్రసంగించారు. నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు కంది మల్లికార్జునరెడ్డి అధ్యక్షత వహించి తొలుత ప్రసంగించారు. అనంతరం ఆంజనేయరెడ్డి ప్రసంగిస్తూ తమ పార్టీ అధిష్టాన ఆదేశాలమేరకు పార్టీ క్రియాశీలకార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీ దేశవ్యాప్తంగా అత్యంత బలోపేతమయిందని, 2014లో కేంద్రంలో అధికారం చేపట్టగా ప్రధానమంత్రిగా డైనమిక్‌లీడర్ నరేంద్రమోడీ బాధ్యతలు స్వీకరించారని, 2019, 2024లో కూడా ఆయన సారధ్యంలో బిజెపి అధికారపగ్గాలు చేపట్టాందన్నారు. నరేంద్రమోడీ తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, చేస్తున్న సంస్కరణలు సర్వజనరంజకంగా ఉన్నాయని, దాంతోనే మళ్ళీ మళ్ళీ అధికారం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. రైతులకు ప్రధానమంత్రి కిసాన్‌సమ్మాన్ పధకం, మహిళలకు వంటగ్యాస్ కనెక్షన్లు, వివిద వర్గాలకు అనేక సంక్షేమ, భీమా పథకాలను అమలుచేస్తున్నారని, ప్రధానమంత్రి తీసుకుంటున్న తలాక్, ముస్లింబిల్లు తదితరాలు అత్యధికశాతం మంది అభినంది స్తున్నారని కర్నాటి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేనలతో బిజెపి కూటమిగా అధికారం పొందామన్నారు. బిజెపిని రాష్ట్రవ్యాప్తంగా, ఆత్మకూరు నియోజకవర్గంలో మరింతగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషిచేస్తామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమలుచేస్తున్న పథకాలు, సాధిస్తున్న అభివృద్ధి తదితరాలను క్రీయాశీల కార్యకర్తలకు వివరించి వారిద్వారా ప్రజలకు తెలియజేసి వారి ఆదరణ పొందాలన్నదే తమ పార్టీ అధిష్టానలక్ష్యమని ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు.

### రికార్డుస్థాయి అభివృద్ధి, సంక్షేమం : కాకువిజయలక్ష్మి

భారతదేశంలో మున్నెన్నడూలేని విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ రికార్డుస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ సాధిస్తున్నారని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు కాకు విజయలక్ష్మి పేర్కొన్నారు. అన్నిప్రాంతాల, అన్ని రాష్ట్రాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం కోసం నరేంద్రమోడీ ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని, ప్రజలు ఎంతో సంతోషంగా ఉంటూ పార్టీని ఆదరిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రధానమంత్రి సాధిస్తున్న ప్రగతి, సంక్షేమం, సంస్కరణలు తదితరాలను పార్టీ క్రియాశీల కార్యకర్తలు ప్రజలకు




వివరించాలని, పార్టీని మరింతగా బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కొందరు స్వార్ధపరులు, అవకాశవాదులు బిజెపిపై అపవాదులు చేస్తున్నారని, వాస్తవపరిస్థితులను ప్రజలకు వివరించాలని, నరేంద్రమోడీ ఎంతో ప్రయోజనకర నిర్ణయాలు తీసుకుంటున్న విషయాలు, అమలుచేస్తున్న బృహత్తర సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలు ప్రజలకు వివరించి గ్రామీణస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని విజయలక్ష్మి కోరారు. ఈసమావేశంలో సీనియర్ బిజెపినేత, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి యశ్వంత్‌సింగ్, సీనియర్ బిజెపి నాయకుడు కె.నాగరాజారెడ్డి, ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, ఏఎస్‌పేట, మర్రిపాడు, సంగం మండలాలకు చెందిన బిజెపి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు బ్యారేజ్‌ను పర్యాటకంగా

# అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు : కమిషనర్ సూర్యతేజ





**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** పెన్నా నదిపై నిర్మించిన నెల్లూరు బ్యారేజ్ పరిసర ప్రాంతాలలో సుందరమైన పచ్చదనాన్ని పెంపొందించి, ఆహ్లాదకరమైన వాతావరణంతో పర్యాటకులను ఆకర్షించే కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 52వ డివిజన్ రంగనాయకులపేట రైలు వీధి, పెద్ద తోట, గోపురం వీధి, యాదవ వీధి, ఆనకట్ట వీధి, తిక్కన పార్కు,నెల్లూరు బ్యారేజ్ తదితర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నెల్లూరు బ్యారేజ్‌ను సందర్శించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, బ్యారేజ్ పరిసర ప్రాంతాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్ది మౌలిక వసతులను కల్పించనున్నామని వెల్లడించారు. డివిజన్ వ్యాప్తంగా డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను ప్రణాళిక బద్దంగా నిర్వహించేందుకు పారిశుద్ధ కార్మికులను వీధుల వారీగా కేటాయించి పనులను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో డ్రైను కాలువల నిర్మాణం ఇతర ఇంజనీరింగ్ వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెన్నా బ్యారేజ్ సమీపంలోని చారిత్రాత్మకమైన తిక్కన పార్కును అభివృద్ధి పరచి ఆసక్తికరమైన చరిత్ర విషయాలను సందర్శకులు తెలుసుకునేలా ఆధునికరించేలా పనులను పూర్తి చేయనున్నామని తెలిపారు. అనంతరం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అన్నా క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను, క్యాంటిన్ నిర్వాహకుల సేవలను పరిశీలించారు. టోకెన్ విధానం ద్వారా ప్రతి ఒక్కరికి ఆహారాన్ని అందించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు రహంతూజానీ, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, వార్డు సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శానిటేషన్ సిబ్బందితో కమిషనర్ సమీక్ష సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.సూర్యతేజ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా శానిటేషన్ సిబ్బందితో బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు శానిటేషన్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో నెల్లూరు నగరంలో వారంలోపు పారిశుద్ధ్యంలో మార్పు కనపడాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. నగరంలోని అన్నీ డివిజన్లలో శానిటేషన్ కార్యదర్శులు సిబ్బంది సమిష్టిగా ప్రణాళిక ప్రకారం డివిజన్ల లోని కాలువలలో మురుగు నీరు సక్రమంగా పారుదల జరిగేటట్టు, అలాగే రోడ్ల పై బ్రషింగ్, బ్లాక్ స్పాట్స్, ఇంటింటి చెత్త సేకరణ, ఫాగింగ్, చౌక్ పాయింట్స్ వద్ద పూర్తిస్థాయిలో శానిటేషన్ కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్యదర్శులు మేస్త్రీలు బాధ్యత వహించాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని సమస్యలను సంబంధిత అధికారికి తెలియజేయాలని సూచించారు. ప్రతి వర్కర్‌కు టైం టు టైం విధి నిర్వహణ షెడ్యూల్ను నిర్ణయించి షెడ్యూల్ ప్రకారం శానిటేషన్ కార్యక్రమాలు విధిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విధులలో అలసత్వం, అనుమతులు లేకుండా హాజరుకాని సిబ్బందిని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని తీసుకుంటామని సిబ్బందిని ఉద్దేశించి హెచ్చరించారు. డివిజన్లో శానిటేషన్ పనులు సక్రమంగా పూర్తిస్థాయిలో జరుగుటకు గాను కావలసిన పరికరాల వివరాలను అందజేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వైఓ నందన్, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను నిబంధనలమేరకు నిర్వహించాలి : ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టే పనులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ సిబ్బందికి సూచించారు. ఆయన బుధవారం మండలంలోని బండారుపల్లి, దేపూరు గ్రామాల్లో ఉపాధిహామీపథకం పనులను పరిశీలించారు. బండారుపల్లిలో పశువులకుంట పనులను, వేతనదారుల హాజరును ఆయన పరిశీలించారు. అక్కడ ఉపాధికూలీలకు ఏర్పాటుచేసిన షేడ్‌ను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా ఆయన పరిశీలించారు. దేపూరులో జరుగుతున్న చెరువు పూడికతీత పనులను ఎంపిడిఓ పరిశీలించారు. ఈసందర్భంగా ఐజాక్‌ప్రవీణ్ ప్రసంగిస్తూ ఉపాధిహామీ పథకం బహుళ ప్రయోజనకరమని, అటు గ్రామీణాభివృద్ధి, మౌళికవసతుల కల్పన, ఇటు పేదలకు ఉపాధి లభిస్తుందన్నారు. ప్రభుత్వం కూలీలకు రోజుకు 307రూపాయల వేతనం చెల్లిస్తున్నందున కొలతప్రకారం పనులు చేస్తే పూర్తి వేతనం లభిస్తుందన్నారు. వేసవి ఎండల దృష్ట్యా ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు తమకు కేటాయించబడిన పనులను చేయాలని ఆయన కూలీలకు సూచించారు. ఉపాధిహామీ పథకంద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం 100రోజుల పని కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, తప్పకుండా నిబంధనలు పాటించాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు. కూలీలు ఏడాదికి ఈపథకంద్వారా సగటున 30వేల రూపాయలు ఆదాయం పొందవచ్చని ఎంపిడివో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం సాంకేతిక సహాయకులు, క్షేత్రసహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల ప్రాణాలు కాపాడండి : ఏపీఓ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ఏపీవో నారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో ఎండలు ఎక్కువగా ఉండటంతో పని ప్రదేశంలోనే నీళ్లు, టెంట్ ప్రథమ చికిత్స పెట్టే తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆయన అన్నారు. ఉపాధి కూలీలకు రోజుకి కొలతల ప్రకారం పని చేస్తే 290 వస్తుందని కూలికి చెప్పాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో పశువులునీటి తొట్టెలను, ఫారం పాండ్, పంట కాలవలు, చెరువులో పూడికతీత చేసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా మెట్ట ప్రాంతమైన మర్రిపాడుకు నీళ్ల లేక చాలా ఇబ్బంది పడుతున్న సందర్భంగా ప్రతి రైతు పొలంలో ఫారం పాండ్ తీసుకుంటే దానివల్ల వర్షపు నీళ్ళు బయటికి పోకుండా ఫారం పాండ్ ఇకిపోయి గ్రౌండ్ వాటర్ పెరిగి బోర్లకి నీరు సమృద్ధిగా పెరుగుతాయని అదేవిధంగా కొన్ని గ్రామాల్లో ఫ్లోరిన్ శాతం ఎక్కువ ఉండటంతో ఫారం పాండ్ నీళ్ల పొలానికి ఉపయోగిస్తే రైతు అధిక దిగుబడులు సాధించ వచ్చని ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం దుర్గామిట్ట లో వేంచేసి ఉన్న శ్రీ మీనాక్షి సమేత శ్రీ సుందరేశ్వర స్వామి వారి దేవస్థానం స్థాపించబడి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వేదమంత్రాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు జరిగాయి. తఅనంతరం సాయంత్రం శ్రీ స్వామివారికి ప్రత్యేక కుంభ హారతులు స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉదయకర్తలు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి పద్మావతమ్మ దంపతులు వ్యవహరించారు. ఈ ఆలయం ఉభయకర్తలు కీర్తిశేషులు అల్తూరి ఆదినారాయణ రెడ్డి సతీమణి సులోచనమ్మ పై కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘురామమూర్తి వేద పండితులు, అర్చకులు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది.

## దివంగత ఆనం వివేకానందరెడ్డి 'కాంస్య విగ్రహ' ఏర్పాటు చేయండి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో నెల్లూరు నగర కమిషనర్ సూర్య తేజను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు బుధవారం సాయంత్రం



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దివంగత ఆనం వివేకానంద రెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. స్థలం కేటాయింపు జరిపితే కాంస్య విగ్రహ ఏర్పాటుకు సంబంధించి అన్ని బాధ్యతలు తాము తీసుకుంటామని తెలిపారు.